
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 74 | ఆదివారం 7 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# ఆంధ్రాలో క్రికెట్ పండుగ

**ఆంధ్ర ప్రీమియర్ లీగ్ కు సర్వం సిద్ధం**

**కడప మంగళగిరి విశాఖ వేదికగా పోటీలు**

**ఆంధ్రాలో ప్రతిభ ఉన్న క్రికెటర్లకు ప్రత్యేక గుర్తింపు తెస్తాం**

**ప్రభుత్వ సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తాం**

**9 న విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభోత్సవం**

**కడపలో మొట్టమొదటిసారిగా ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు**

**బహుమతులు ప్రధానోత్సవం ముగింపు వేడుకలు మంగళగిరి**

**ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు వెల్లడి**





**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి**
**అమరావతి జూన్ 7**

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐ కు అనుబంధంగా గత 75 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తున్న విషయం తెలిసిందే విశాఖ వేదికగా మరోసారి ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏ పీ ఎల్ పోటీలు నిర్వహణకు సర్వం సిద్ధమైంది ఈ ఏడాదివైజాగ్ కడప మంగళగిరి

- మిగతా2లో

# పశ్చిమ గోదావరి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన



**సిద్ధాంతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్న సీఎం**

**రైతులతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి**

**6 నెలల్లో 26.46 లక్షల పాస్ పుస్తకాలు రైతులకు అందజేత**

**అంకుశం ప్రతినిధిఅమరావతి, జూన్ 7 :-**

గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లోని తప్పులను సరిదిద్దుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు కొత్త పుస్తకాలను అందిస్తోంది. రైతుల సమక్షంలోనే రీ సర్వే చేసి వారి ఆమోదంతో పాస్ పుస్తకాలను ఇస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతీ నెలా మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా నేరుగా ఆయనే రైతులతో సమావేశమై వారి సమక్షంలోనే అధికారులతో భూమి వివరాలను చదివించి పుస్తకాలను

- మిగతా2లో

# హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా..



**సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం**

**పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారు**

**హిట్లర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుంది**

**రేవంత్‌రెడ్డి పాపాలకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంటుంది**

**తెలంగాణ ప్రజలకు ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెబుతూనే ఉండాలి**

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన

# నేను తొందరపడను..

**సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**

**తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదు**

**తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయి**


**తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు**



**హైదరాబాద్**

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను అపేటోడు ఇంకా తెలంగాణలో పుట్టలేదని చెప్పుకొచ్చారు. ఆదివారం హైదరాబాద్ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయని

- మిగతా2లో



# ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్‌ను పరిశీలించండి

**నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ (చీఎఖీవదీ) ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుచేయండి**

**గిరెడ్మెట్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ**



**అంకుశం ప్రతినిధి అమరావతి జూన్ 7**

రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ మినరల్స్ సంస్థ గిరెడ్మెట్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాస్కోలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భారతదేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు గిరెడ్మెట్ వంటి సంస్థలతో సాంకేతిక భాగస్వామ్యం భవిష్యత్తులో విలువైన అవకాశాలను తెరుస్తుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరులను ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ � రేర్ ఎర్త్ ఎలిమెంట్ (=జుజు) రిఫైనింగ్ హబ్ ను ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించండి. భారతదేశంలో విస్తరిస్తున్న భారతదేశపు విస్తరిస్తున్న జు౨, పవన విద్యుత్ మార్కెట్లకు సరఫరా చేయడానికి, గిరెడ్‌మెట్ ప్రాసెసింగ్ టెక్నాలజీని ఉపయోగించి, నెల్లూరులో ఫుల్ సైకిల్ రేర్-ఎర్త్ శాశ్వత అయస్కాంతాల తయారీ కోసం నియోడైమియం మాగ్నెట్ (చీఎఖీవదీ) ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించండి. భారతీయ టెక్ కారిడార్‌లో సిద్ధంగా ఉన్న ప్లగ్-అండ్-ప్లే ప్రయోగశాలల మద్దతుతో మెటలర్జీ అల్ట్రా-ప్యూర్ సెమీకండక్టర్ �‌ ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ ల్యాబ్ సహ-స్థాపనకు చొరవచూపండి. పారిశ్రామిక వ్యర్థాలు, మైనింగ్ టెయిలింగ్స్ నుండి వ్యూహాత్మక అరుదైన లోహాలను వెలికితీయడానికి, యాజమాన్య వెలికితీత సాంకేతికతలను అమలు చేయడంలో భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. 1931లో స్థాపించబడిన గిరెడ్మెట్ సంస్థ మాస్కో కేంద్రంగా పనిచేస్తూ

- మిగతా2లో



# ఆంధ్రాలో క్రికెట్ పండుగ

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో నూతనంగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు మూడు ప్రాంతాల్లో నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది మంగళగిరి కడప విశాఖపట్నంలో క్రికెట్ ఫీవర్ ప్రారంభమైంది ఒక్కసారిగా వేడెక్కింది క్రికెట్ అభిమానులు క్రికెట్ ప్రేమికులు స్టేడియంలలోసందడి చేయడానికి సిద్ధమవుతున్నారు ఆంధ్రాలో క్రికెట్ సందడి ప్రారంభమైంది ఆంధ్రలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించేందుకు ఆంధ్రాలో అన్ని ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధి విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏ పీ ఎల్ పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఇందుకు సంబంధించిన వివరాలను సానా సతీష్ బాబు అంకుశం కు వివరించారు ఆంధ్రాలో ఈ సంవత్సరం నూతనంగా మూడు ప్రాంతాల్లో విశాఖపట్నం తో పాటు కడప మంగళగిరి ప్రాంతాల్లో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మూడు ప్రాంతాల్లో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నిర్వహించడం ద్వారా యువ క్రికెటర్లకు ప్రోత్సహించడంతోపాటు క్రికెట్ అభివృద్ధికి దోహదపడుతుందని సానా సతీష్ బాబు అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ సహకారంతో ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో మ్యాచులు నిర్వహించడం జరుగుతుందని క్రికెట్ క్రీడాభిమానులు క్రీడాకారులు ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని సానా సతీష్ బాబు పిలుపునిచ్చారువిశాఖపట్నంలో ఈ నెల 9వ తారీఖున ప్రారంభం చేయడం జరుగుతుందని కడప వైయస్ రాజారెడ్డి స్టేడియంలో రెండో రౌండ్ పోటీలు ఉంటాయని చివరి రౌండు పోటీలు క్వార్టర్ ఫైనల్స్ సెమీఫైనల్స్ ఫైనల్ పోటీలు మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు నిర్వహించడం జరుగుతుందని సానా సతీష్ బాబు అన్నారు ముగింపు సమావేశం కూడా మంగళగిరి స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం మంగళగిరి స్టేడియం ను సర్వాంగ సుందరంగా తయారు చేస్తున్నామని నూతనంగా ఫ్లడ్ లైట్స్ ని ఏర్పాటు చేశామని ప్రత్యేక చొరవతో మంగళగిరి స్టేడియం ని గతంలో ఎవరు తయారు చేయని విధంగా అద్భుతంగా తయారు చేశామని మంగళగిరి స్టేడియంలో పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు తరలి వచ్చే అవకాశం ఉందని అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేసినేని శివనాథ్ సూచనలు సలహాలతో కార్యవర్గం అందరూ కలిసికట్టుగా క్రికెటర్లు అందరి సహకారంతో సూచనలతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ను పెద్ద ఎత్తున ఏడాది నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ సహకారంతో మరింత అద్భుతంగా ఏపీఎల్ టోర్నమెంట్ నిర్వహించి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్టను పెంచుతామని ఇందుకోసం అనేక కమిటీలను సైతం ఏర్పాటు చేశామని అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా టోర్నమెంట్ ని విజయవంతం చేస్తామని సానా సతీష్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు వచ్చే ఏడాది మరిన్ని జిల్లాలలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను విస్తరిస్తామని మరిన్ని జిల్లాలలో టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఎక్కువ జిల్లాలలో పోటీలు నిర్వహించడం ద్వారా క్రికెట్ ఆడేందుకు ప్రోత్సహించేందుకు దోహదపడుతుందని ఆయా ప్రాంతాల్లో యువ క్రికెటర్లకు ఆడే అవకాశం కల్పించాలన్నదే తమ లక్ష్యమని సానా సతీష్ బాబు తెలిపారురాష్ట్రంలో ఎంతోమంది ప్రతిభ ఉన్న క్రికెటర్లు ఉన్నారని వారికి సరైన గుర్తింపు లేక ఆర్థికపరమైన ఇబ్బందులు వల్ల సరైన శిక్షణా శిబిరాలు లేకపోవడం వల్ల వెలుగులోకి రాలేకపోతున్నారని అటువంటి వారిని అందరిని గుర్తించే పనిని ఇప్పటికే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రారంభించిందని అన్ని ప్రాంతాల్లో ఫాస్ట్ బౌలర్ హంట్ స్పిన్నర్స్ కు ప్రత్యేక హంట్ కార్యక్రమాలను నిర్వహించామని ఎంతోమంది దీని ద్వారా వెలుగులోకి వస్తున్నారని భారత మాజీ సెలక్షన్ కమిటీ చైర్మన్ క్రికెటర్ కిరణ్ మోరేని తీసుకువచ్చి విజయనగరంలో వికెట్ కీపింగ్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలోని ప్రతిభ ఉన్న వికెట్ కీపర్ల అందరినీ ఎంపిక చేసి మహిళా క్రికెటర్లకు సైతం కిరణ్ మోరియాతో వికెట్ కీపింగ్ పై అవగాహన కల్పించగలిగామని ఇది ఒక మంచి పరిణామం అని ఇది క్రికెట్ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందనిసానా సతీష్ బాబు అన్నారు భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సొంతంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ లకు స్టేడియంలో నిర్మిస్తామని అందులో ఫ్లడ్ లైట్స్ సౌకర్యం ఉండే విధంగా చూస్తున్నామని సానా సతీష్ బాబు అన్నారు రాయలసీమలో కూడా అన్ని ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే కడప జిల్లాలో అన్ని సౌకర్యాలు పూర్తి చేశామని రాబోవు రోజుల్లో అనంతపురం జిల్లాలోని ఆర్ డి టి స్టేడియం నందు ఫ్లడ్ లైట్స్ సౌకర్యం కల్పిస్తామని కర్నూలు లో స్టేడియం నిర్మిస్తామని ఇప్పటికే చిత్తూరులో వాయల్పాడు లో క్రికెట్ స్టేడియం నిర్మించడం జరిగిందని భవిష్యత్తులో అన్ని జిల్లాలలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్ని జిల్లాలకు సమానంగా చూస్తూ క్రికెట్ ను అభివృద్ధి చేస్తామని సానా సతీష్ అన్నారు ఈ ఇయర్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ మొత్తం నుంచి ఉత్తమ ప్రతిభ ప్రదర్శించబడి, ప్రతిభావంతులైన క్రికెటర్లు భారీ ఫాలోఅప్‌ను అందిస్తారని ఆశిస్తున్నారు. ఈసారి మొత్తం ఏడు జట్లు రౌండ్-రోబిన్ లీగ్ ఫార్మాట్‌లో పోటీ పడతాయి మరియు మ్యాచ్‌లు విశాఖపట్నం, కడప మరియు మంగళగిరిలో నిర్వహిస్తారు. ఆంధ్రా గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగరావు వ్యవహరిస్తున్నారని ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏ పీ ఎల్ గవర్నమెంట్ బాడీ ఆధ్వర్యంలో ఇప్పటికే పూర్తిస్థాయి షెడ్యూల్ను విడుదల చేయడం జరిగిందని సానా సతీష్ బాబు వివరించారు ఏడాది మొత్తం ఏడు జట్లు ఏపీలో పోటీ పడుతున్నాయని గత ఏడాది జరిగిన టోర్నమెంట్లో తుంగభద్ర వారియర్స్ జట్టు ఛాంపియన్గా గెలిచిందని రన్నర్స్ గా అమరావతి రాయల్స్ జట్టు నిలిచిందని సానా సతీష్ బాబు గుర్తు చేశారు ఈ ఏడాది అన్ని టీములో బాగా ప్రాక్టీస్ చేశాయని ఈ టోర్నమెంట్ అద్భుతంగా ఆంధ్ర ప్రజల్ని ఆకట్టుకుంటుందని మరింతగా క్రికెట్ అభివృద్ధికి దోహదపడుతుందని ఇది ఆంధ్రాలో క్రికెట్ రూపురేఖలు మార్చేందుకు కొత్త శకం ప్రారంభమవుతుందని సానా సతీష్ ఆశాభావం వ్యక్తం చేశారు

**ఆంధ్రా 2026లో పాల్గొనే జట్లు:**

తుంగభద్ర వారియర్స్ జట్టు గత ఎడాది విజేతగా నిలిచింది
భీమవరం బుల్స్ రాయలసీమ రాయల్స్ విజయవాడ
సన్‌షైనర్స్ అమరావతి రాయల్స్
సింహాద్రి లయన్స్. కాకినాడ కింగ్స్

టోర్నమెంట్ రాష్ట్ర స్థాయి క్రికెట్‌ను మరింత ప్రోత్సహించడానికి, స్థానిక కీలక ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడానికి గొప్ప వేదికగా ఉంటుంది. మూడు హోస్ట్ నగరాలలోని ఆధునిక మరియు ప్రపంచ ప్రమాణాలు కలిగిన స్టేడియాల్లో క్రికెట్ జరిగే విధంగా ఏర్పాట్లు చేయబడ్డాయి, ఫ్యాన్స్‌కు మంచి నాణ్యమైన క్రికెట్ అనుభవం లభిస్తుంది. అని సానా సతీష్ అన్నారు

ఆంధ్ర లోని అన్ని ప్రాంతాల్లో ఉన్న మీడియా ప్రతినిధులు, ఆంధ్ర ప్రీమియర్ లీగ్ విజయవంతం చేయడానికి సహకారం అందించాలని మూడు ప్రాంతాల్లో జరిగే క్రికెట్ పోటీలకు మీడియా మిత్రులు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కోరారు

# భూముల ధరలకు రెక్కలు

**50 నుంచి 70 శాతం పెరుగుదల**

**నల్లగొండ వీలిన గ్రామాలు, స్లమ్ ఏరియాలో గజం ధర రూ.2,600**

**పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందులు**

**భూములు, ప్లాట్లు కొనుగోలు చేయడానికి అనాసక్తి**




**మిర్యాలగూడ :** ప్రభుత్వం వ్యవసాయ భూములు, ప్లాట్ల ధరలు పెంచడంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో కొనుగోళ్లకు బ్రేక్‌లు పడ్డాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో భూ ముల ధరలు 50 నుంచి 70 శాతం పెంచడంతో కొనుగోలుదారులు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సందడి తగ్గింది. పట్టణంలోని ఖమ్మం రోడ్డు సాగర్ రోడ్డు పరిధిలో గజం పాత ధర రూ.27,100 ఉండగా ప్రస్తుతం రూ.40,700లకు పెంచారు. ప్రభుత్వ దవాఖాన ఏరియాలో పాత ధర రూ.23 వేలు ఉండగా ప్రస్తుతం రూ.40,700లకు పెంచారు. రెడ్డి కాలనీలో పాత ధర రూ.10,800 ఉండగా కొత్తగా రూ.18,900లకు పెంచారు. పట్టణంలో 50 నుంచి 80 శాతం వరకు ప్లాట్ల ధరలు పెంచారు. మిర్యాలగూడ మండలంలో ఎకరం ధర రూ.6.75 లక్షలు ఉండగా రూ.10 లక్షలకు పెం చారు. వివిధ గ్రామాల్లో భూములను బట్టి 50 నుంచి 70 శాతం ధరలు పెం చారు. దామరచర్ల మండలంలో ఎకరం పాత ధర రూ.9 లక్షలు ఉండగా రూ.13.50 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 50 నుంచి 70 శాతం వరకు భూముల ధరలు పెంచారు. మాడుగులపల్లి మండలంలో ఎకరం పాత ధర రూ.4లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.7.65 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 50 శాతం వరకు ధరలు పెరిగాయి. వేములపల్లి మండలంలోని ఇటిక్యాలలో ఎకరం ధర రూ.6.70 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.12.60 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 30 నుంచి 55 శాతం భూములు ధరలు పెరిగాయి. అడవిదేవులపల్లి మండలంలో ఎకరం పాత ధర రూ.5.25 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ. 7.80 లక్షలకు పెంచారు. ఈ మండలంలోనూ 50 శాతం ధరల పెంచారు.

**నకిరేకల్ మున్సిపాలిటీలో గజం ధర గరిష్టంగా రూ.4,400**

నకిరేకల్, జూన్ 6: భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రభుత్వం పెంచిన భూ ముల ధరలు ఈ నెల 5 నుంచే అమలులోకి వచ్చిన విషయం విదితమే. నకిరేకల్ మున్సిపాలిటీలోని 20 వార్డులు, 17 పంచాయతీల్లో భముల ధరల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. భూముల ధరలు పట్టణంలో ఎక్కువ, గ్రామా ల్లో తక్కువ పెరిగాయి. మున్సిపాలిటీలో గరిష్టంగా గజం ధర రూ.4,400, గ్రామాల్లో రూ.500 పెరిగాయి. మున్సిపాలిటీలోని నకిరేకల్-తిప్పర్తి రోడ్డులో గతంలో గజం రూ.5,800 ఉండగా ప్రస్తుతం రూ.10,200 , కడపర్తి రోడ్డులో కెనాల్ ఎదుట రూ.5,800 నుంచి రూ.8,700, కెనాల్ తరువాత రూ.5,800 నుంచి రూ.6,300, మూసీ రోడ్డులో గజం ధర రూ.5,800 నుంచి రూ.10, 200, ఇనుపాముల బైపాస్ నుంచి పద్మానగర్ బైపాస్ వరకూ మెయిన్‌రోడ్డులో రూ.7,800 నుంచి రూ.13,700, మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో గతంలో గజం ధర రూ.600 ఉండగా ప్రస్తుతం రూ.1,100 పెంచారు. భూముల ధరలు 90 శాతం పెరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ అనూష చెప్పారు.

**నల్లగొండలో గజం భూమి ధర రూ.40,700**

నీలగిరి, జూన్ 6: నల్లగొండ పట్టణంలో గజం ధర రూ.40,700లకు పెం చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పట్టణంలో భూముల ధరలను మూడు విభాగాలుగా విభజించారు. కమర్షియల్, రెసిడెన్సీ, అపార్ట్‌మెంట్ అంటూ ధరలు పెంచేశారు. పెంచిన ధరలు శు క్రవారం నుంచి అమలులోకి వచ్చాయి. 50 నుంచి 100శాతం ధరలు పెంచారు. కార్పొరేషన్‌లోని ప్రధా న రహదారులు, కాలనీల్లో ఎక్కువ శాతం పెంచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక మోస్తరులో పెరిగాయి. వ్యవసాయ భూములకు 50 నుంచి 60 శాతం మార్కెట్ విలువ పెంచారు. పెరిగిన మార్కెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నాయి. నల్లగొండ పట్టణాన్ని కమర్షియల్, రెసిడెన్సియల్‌గా నిర్ణయిస్తూ 519 ప్రాంతాల్లో ధరలు పెంచారు. అత్యధికంగా ప్రకాశంబాజర్‌లో రూ.40,700 కాగా అత్యల్పంగా వీలిన గ్రామాల్లో రెసిడెన్షియల్ ఏరియాలో రూ.2,600 ధర నిర్ణయించారు. ప్రకాశంబజార్‌లో మూడు భాగాల్లో అత్యధికంగా కమర్షియల్ ఏరియాలో మడిగెలు రూ.40,700 మార్కె ట్ విలువలో ప్రకాశంబజార్ మెయిన్ రోడ్డు, మడిగెలు, తిరుమల కార్నర్‌ను కేటాయించారు. ఉరబ్ మేళాలో రూ.26 వేలు కాగా అనంద్‌నగర్, వాల్మికినగర్‌లో రూ.4,200, బోట్టుగూడలో రూ.4,800లుగా నిర్ణయించారు. మరో స్లాట్‌లో రూ.39,600 ప్రకాశంబాజార్‌లోని బేకరి నుంచి పాత కలెక్టరేట్ వరకు, గుండగోని మైసయ్య విగ్రహం నుంచి ప్రకాశంబజార్‌లోని బేకరీ వరకు నిర్ణయించారు.

క్లాక్‌టవర్ కేంద్రంగా చుట్టూ ప్రధాన రహదారులు కమర్షియల్ ధర రూ.32 వేలుగా నిర్ణయించారు. క్లాక్‌టవర్ సెంటర్ నుంచి ఆర్పీ రోడ్డు డీఈ వో కార్యాలయం సమీపంలోని అల్ఫాస్కూల్, పాత కలెక్టరేట్ ఏరియా, న్యూ ప్రకాశంబజార్, గోదాం ఏరియాలు కేటాయించారు. రూ.26,400 పెద్ద గడియారం నుంచి బస్టాండ్ మీదుగా గోల్లగూడెం వరకు, రైల్వేట్రాక్ వరకు హైదరాబాద్ ఏరియా, డీఎస్పీ కార్యాలయం ఏరియా, ఫైర్ స్టేషన్ ఏరియా, డీఈవో కార్యాయలం ఎదురుగా మిర్యాలగూ రోడ్, మాజ్ కాంప్లెక్స్, ఎన్‌జీవోస్ భవన్, వస్త్రలత బజార్, ఊరబ్ వీధులను నిర్ణయించారు. ఈ ఏరియాలో రెసిడెన్సియల్‌కు రూ.14 వేల నుంచి 20 వేల వరకు నిర్షయించారు. రూ.21,300 డీఈవో ఆఫీస్ నుంచి సెయింట్ అల్ఫోస్ స్కూల్ వరకు నిర్ణయించారు. రెసిడెన్షియల్ ఏరియాలకు మాత్రం రూ.14 వేల నుంచి రూ.20 వేల వరకు నిర్ణయించారు

## ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్ ను పరిశీలించండి

-మొదటిపేజీ తరువాయి

శాస్త్ర, సాంకేతిక వ్యవస్థలో కీలక పరిశోధన-డిజైన్ సంస్థగా కొనసాగుతోంది. రేర్ ఎర్త్ మూలకాలు, కీలక లోహాలు, సెమీకండక్టర్ పదార్థాలు, అధిక శుద్ధి రసాయనాల రంగాల్లో ఈ సంస్థకు ప్రత్యేక నైపుణ్యం ఉంది. గిరెడ్మెట్ సంస్థ జాతీయ సాంకేతిక స్వావలంబనను బలోపేతం చేసే కేంద్రంగా పనిచేయడంతో పాటు అంతర్జాతీయ సహకారాల ద్వారా కూడా తన ప్రభావాన్ని విస్తరించుకుంటోంది. మాస్కోలోని ప్రత్యేక ప్రయోగశాలలు, పైలట్ స్థాయి పరీక్షా సౌకర్యాలు, డిజైన్ కేంద్రాలు =శీయ్‌శీఏ విస్తృత పారిశ్రామిక నెట్‌వర్క్‌తో అనుసంధానమై పనిచేయడం వల్ల ఈ సంస్థ పరిశోధనతో పాటు పారిశ్రామిక అమలు సామర్థ్యం కలిగిఉంది. ముఖ్యంగా కీలక ఖనిజాలు, బ్యాటరీ రీసైక్లింగ్, రేర్ ఎర్త్ ప్రాసెసింగ్, అధునాతన పదార్థాల అభివృద్ధి వంటి రంగాల్లో భారతదేశంతో భాగస్వామ్య అవకాశాలు పెరుగుతున్నాయి.

## పశ్చిమ గోదావరి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

-మొదటిపేజీ తరువాయి

అందజేస్తున్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం సిద్ధాంతంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొననున్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ అనంతరం వారితో ప్రత్యేకంగా భేటీ అవుతారు.

**ఆరు నెలల్లో 26.46 లక్షల పాస్ పుస్తకాలు అందజేత**

జనవరి నుంచి ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తోంది. ఇప్పటి వరకు 6,688 గ్రామాల్లో రీ-సర్వే నిర్వహించింది. అందులో 6,459 గ్రామాలకు చెందిన 26.46 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించింది. వచ్చే 9 నెలల్లో మరో 10,357 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం విధించారు. ఈ గ్రామాలకు సంబంధించి మొత్తం 67.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తొలిసారి బ్లాక్‌చైన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతీ భూ యూనిట్‌కు శాశ్వత బ్లాక్‌చైన్ ఐడీ ఇస్తోంది. దీని వల్ల ఒకసారి నమోదైన సమాచారాన్ని ఎవరూ మార్చడానికి అవకాశం ఉండదు. భూముల సర్వే ప్రారంభం నుంచి తుది రికార్డు వరకు ప్రతి దశలో ఈ-కేవైసీ తప్పని సరి చేసింది. తొలుత రైతుకు డ్రాఫ్ట్ పుస్తకాన్ని అందించి... రైతు తన వివరాలను పరిశీలించుకుని ఈ-కేవైసీ ద్వారా ధృవీకరించిన తర్వాతే తుది పాస్ పుస్తకం ముద్రణకు వెళ్తోంది.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం 10.25 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11 గంటలకు పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామానికి చేరుకుంటారు. 11.15 గంటలకు మీ భూమి -- మీ హక్కు ప్రజా వేదిక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 02.30 గంటలకు రైతులతో సమావేశమవుతారు. 03.15 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను ముగించుకుని సాయంత్రం 05.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ఎంత రెచ్చగొట్టిన తాను తొందరపడనని అన్నారు. అన్నింటికి సమయమే సమాధానం చెబుతోందని పేర్కొన్నారు. ఆయన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. దళితులు, బీసీలు రేవంత్‌రెడ్డి ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

**కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో డ్రగ్స్ పెరుగుతున్నాయి**

కార్పొరేట్ స్కూల్స్‌లో, ఇంజినీరింగ్ కాలేజీల్లో డ్రగ్స్ కార్యాకలాపాలు పెరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అలర్ట్‌గా ఉండి యువతను కాపాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో డ్రగ్స్ కల్చర్ భారీగా పెరిగిందని పేర్కొన్నారు. తాను బస్తీలో పర్యటించడానికి వెళ్తే మహిళలు డ్రగ్స్ గురించి తనకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ వేదికగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. యువత మత్తుకు బానిసలు, నిర్వీర్యం అవుతున్నారని అన్నారు. నీవురుగప్పిన నిప్పుల, చాప కింద నీరులా డ్రగ్స్ పెరిగిపోతున్నాయని.. దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. యువశక్తి నిర్వీర్యమైతే దేశానికి ప్రమాదకారమని అన్నారు. డ్రగ్స్ ద్వారా యువత తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. యోగా చేయడం ద్వారా డ్రగ్స్ నుంచి బయట పడేయొచ్చని చెప్పారు.

సమాజాన్ని చైతన్యం చేయాలి..

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని.. సమాజాన్ని చైతన్యం చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు. 20వ తేదీన ఎల్బీస్టేడియంలో యోగా డే కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. 21వ తేదీన ఆయా పాఠశాలల వద్ద విద్యార్థులతో కలసి యోగా చేయాలని పిలుపునిచ్చారు. 24వ తేదీన అవర్స్ యోగా డే కౌంట్‌డౌన్‌గా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఐక్యరాజ్యసమితిలో యోగా గురించి ప్రతిపాదన చేశారని ప్రస్తావించారు. 170 దేశాలు ఏకగ్రీవంగా ఈ తీర్మానం చేశాయని వెల్లడించారు. 225 దేశాలు యోగాడేను అధికారికంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు.

యోగా ద్వారా ఆరోగ్యం..

ఆయా కార్పొరేట్ కంపెనీలు యోగా కోసం ఉద్యోగులు పని చేసే ప్రాంతాల్లోనే స్థలం కేటాయిస్తున్నాయని కిషన్‌రెడ్డి వివరించారు. రోగం వచ్చిన తర్వాత లక్షలు ఖర్చు చేస్తామని.. కానీ యోగా ద్వారా ఖర్చు లేకుండా ఆరోగ్యం వస్తుందని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు యోగా చేస్తే తెలివి తేటలు పెరుగుతాయని.. టీచర్లకు కూడా వారిలోని టాలెంట్ పెరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా యోగా డే కార్యక్రమాలు నిర్వహించాలని కిషన్‌రెడ్డి సూచించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నంచర్లలో జామ తోట దగ్ధం

**పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో గోలి రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన జామ తోట ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దద్దమైంది. గ్రామ సమీపంలోని తన వ్యవసాయ భూమిలో రాజేందర్ రెడ్డి రెండు ఎకరాల్లో జామ తోటను సాగు చేశారు. ఆదివారం ఉదయం తోట పక్కనే వదులుగా ఉన్న తీగలు గాలికి చెట్టుకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి జామ తోటకు అంటుకున్నట్టు తెలిపారు. దీంతో రెండు ఎకరాల్లోని జామ తోట పూర్తిగా దగ్ధమైందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతు రాజేందర్ రెడ్డి కోరారు.

## ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన మేకల సౌమ్య అనే విద్యార్థిని బాసరలో ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించగా ఆమెను గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ధర్మారం మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన సౌమ్య 600 మార్కుల గాను 562 మార్కులు సాధించింది. సదరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చింది. దీంతో ఆదివారం విద్యార్థిని సౌమ్యను ఆ గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో స్థానికుడు మోతె వెంకటేష్, వార్డు సభ్యులు తోడేటి సాగర్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ విద్యార్థిని సౌమ్య ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత విద్యను ధర్మారం మోడల్ స్కూల్లో చదివి టెన్త్ లో 562 మార్కులు సాధించడం హర్షనీయమని అన్నారు. సౌమ్య తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో

# ఆధ్యాత్మికతకు యోగ వారధి

- యోగతో సమతుల్యత, ప్రశాంతత, ఆత్మవిశ్వాసం సాధ్యం – టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర
- టీటీడీ 'యోగ--ఆరోగ్యానంద' కార్యక్రమానికి ఘన శ్రీకారం
- జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు





**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 7:** యోగ సాధన ద్వారా వ్యక్తి జీవితంలో సమతుల్యత, ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21) సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోగ--టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమాన్ని ఆదివారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, జూన్ 7 నుంచి 21 వరకు టీటీడీ ఉద్యోగులందరూ క్రమం తప్పకుండా యోగ సాధనలో పాల్గొనాలని సూచించారు. యోగాభ్యాసం వల్ల ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందన్నారు. ప్రారంభంలో యోగ కొంత కష్టంగా అనిపించినప్పటికీ, నిరంతర సాధన ద్వారా శరీరం, మనస్సుపై సంపూర్ణ నియంత్రణ సాధించవచ్చని చెప్పారు. యోగతో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, అంతర్గత చైతన్యం పెంపొందుతాయని వివరించారు. మానసిక ఒత్తిడికి యోగానే ఉత్తమ పరిష్కారం : అడిషనల్ ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరి నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడులు, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి యోగ సాధన అత్యంత అవసరమని అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్. వెంకయ్య చౌదరి అన్నారు. యోగ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, భావోద్వేగ నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. భయం, ఆందోళన, ఉద్వేగాల వంటి ప్రతికూల భావోద్వేగాలను అధిగమించి మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు యోగ ఒక అద్భుతమైన సాధనమని పేర్కొన్నారు. స్వామి వివేకానందుడు, గౌతమ బుద్ధుడు వంటి మహనీయులు సైతం యోగ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తు చేశారు. ఆధ్యాత్మికతకు యోగ వారధి : జేఈవో డా. ఎ. శరత్ యోగ అనేది కేవలం ఆరోగ్య సాధన మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వికాసానికి మార్గదర్శకమని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అన్నారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు జూన్ 20 వరకు యోగా ప్రామాణిక విధానాల ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఉద్యోగి ప్రతిరోజూ ఉదయం జరిగే యోగాభ్యాసంలో పాల్గొనాలని కోరారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 18, 19, 20 తేదీలలో ఉద్యోగులకు యోగ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 21న టీటీడీ పరిపాలనా భవనంలోని పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

అంతకుముందు టీటీడీ పరిపాలనా భవనం, ఎస్వీ ఆయుర్వేద కళాశాల, స్విమ్స్, బర్డ్, శ్వేత భవనం, ఎస్వీ సంగీత కళాశాల, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం తదితర కేంద్రాలలో ఉద్యోగులు, విద్యార్థులు, సిబ్బంది గంటపాటు యోగాసనాలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా మహతి కళాక్షేత్రానికి చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. మహతి కళాక్షేత్రంలో ఎస్వీబీసీ రూపొందించిన యోగాపై ప్రత్యేక ఆడియో--విజువల్ ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం యోగా మాస్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు, వివిధ యోగాసనాల ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.

టిటిడి ఆలయాల్లోని వివిధ ప్రాంతాల్లో టిటిడి ఆరోగ్యానంద ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్వీడబ్ల్యూ కళాశాల తెలుగు విభాగాధిపతి డా. కృష్ణవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, టీటీడీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, హెచ్‌డీపీపీ ఇన్‌చార్జ్ కార్యదర్శి డా. మేడసాని మోహన్, డిప్యూటీ ఈవోలు శ్రీ ఆనందరాజు, గోవిందరాజన్, శివప్రసాద్, సెల్వం, సీఎంవో శ్రీమతి కుసుమకుమారి, వీజీవో గిరిధర్, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, శ్రీవారి సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతలో 08న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక,

- : సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..
- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 07 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో జూన్ 8వ తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కోరారు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీఖిఎ.ఖజా.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

జూన్ 08వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :

– జూన్ 08వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, మరియు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళలు సుదూర గ్రామాలు మరియు మండలాల నుండి వస్తున్నందున, ప్రజా భద్రత దృష్ట్యా మరియు వడదెబ్బను నివారించడానికి, సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు



సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

# నా తండ్రి కొండన్న ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేను







- ధర్మవరపు కొండన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- వెంకటాపురంలో ఘనంగా జయంతి కార్యక్రమం, సేవా కార్యక్రమాలు
- ఎమ్మెల్యే సునీతను కలిసిన నూతన తహసీల్దార్లు

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 7:** నా తండ్రి ధర్మవరపు కొండన్న జ్ఞాపకాలను, ఇచ్చిన ధైర్యాన్ని ఎప్పటికీ మరువలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో ధర్మవరపు కొండన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కొండన్న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించి.. ఇన్ఫిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ వారి సహకారంతో వెంకటాపురం గ్రామానికి చెందిన 40మంది మహిళలకు 6లక్షల రూపాయలు విలువైన కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తన తండ్రికి సంబంధించిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవితంలో ఎన్నో సందర్భాల్లో తనకు అండగా నిలిచారని... మరి ముఖ్యంగా పరిటాల రవి మరణం సమయంలో ఆయన ఇచ్చిన ధైర్యం ఎప్పటికీ మరువలేనన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఎప్పటికీ జ్ఞాపకాల రూపంలో మాతోనే ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

### రెవెన్యూ సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపండి

రెవెన్యూ సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని.. నూతన తహసీల్దార్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురం తహసిల్దర్ గా నియమింపబడిన ఉదయ్ భాస్కర్, కనగానపల్లి తహసిల్దార్ గా నియమింపబడిన మనోజ్ కుమార్ ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వెంకటాపురంలోని నివాసంలో ఆమెను వారు కలిశారు. అనంతపురం రూరల్, కనగానపల్లి మండలాల్లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా రెవెన్యూ పరంగా వస్తున్న సమస్యల విషయంలో వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు...

## రాప్తాడు ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా ఎస్.బి. చెన్నకేశవులు బాధ్యతలు


**రాప్తాడు అంకుశం న్యూస్ జూన్ 7:** నియోజకవర్గ కేంద్రం రాప్తాడు మండల తహశీల్దారుగా ఎస్.బి.చెన్నకేశవులు నియమితులయ్యారు. ఇక్కడ రెగ్యులర్ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన పి. విజయకుమారికి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించడంతో, జిల్లా ఉన్నతాధికారులు ఆయన స్థానంలో చెన్నకేశవులనకు (ఎఫ్.ఏ.సీ) బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం అనంతరం టీడీపీ మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళిని ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఎస్.బి. చెన్నకేశవులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ?ఈ సందర్భంగా ఎస్.బి. చెన్నకేశవులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రెవెన్యూ సేవలను అర్హులకు సకాలంలో అందేలా చూస్తానని, కార్యాలయానికి వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.



## వీరపురం సైబీరియన్ పక్షుల సందర్శనలి

– జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్





**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్ 7:** శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ గారు జిల్లాలోని ప్రముఖ పక్షి సంరక్షణా కేంద్రమైన వీరపురం గ్రామాన్ని సందర్శించారు. ఏటా శీతాకాలం, ఎండాకాలం సీజన్లలో సుదూర సైబీరియా దేశం నుండి ఇక్కడికి వలస వచ్చే పెయింటెడ్ స్టార్క్ (రంగుల కొంగలు) పక్షుల జీవన విధానాన్ని, వాటికి స్థానికులు కల్పిస్తున్న రక్షణను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ..దశాబ్దాలుగా వేల కిలోమీటర్ల దూరం నుండి వస్తున్న ఈ పక్షులను గ్రామస్తులు తమ సొంత బిడ్డల్లా ఆదరించడం, రక్షించడం ఎంతో అభినందనీయం. వీరపురం పక్షి కేంద్రాన్ని మరింత మెరుగైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. పక్షులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చెరువుల్లో నీటి లభ్యతను పర్యవేక్షించాలని, పక్షుల సంరక్షణకు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో పాల్గొన్న కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్




**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా, కదిరి,జూన్:7:**వెన్నుపోటు కు రెండేళ్లు కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా,ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా,వెన్నుపోటు కు రెండేళ్లు కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు,ఈ కార్యక్రమం చేయడం జరిగిందని కదిరి నియోజకవర్గం సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ తెలియజేశారు. కదిరి టౌన్ హాల్ నందు,చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా నల్లబెలున్లు ఎగరవేసి ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శన ద్వారా మక్బుల్ వివరించారు,ఆ తరువాత,యువత, మహిళా,రైతులకు చేసిన చంద్రబాబు మోసం చేశారని మోసాలకు నిరసనగా నల్ల బెలూన్ లను బిఎస్ మక్బూల్ అహ్మద్ ఎగరవేశారు. ఆ తర్వాత ఈ నెల 12 వ తేదీన జరుగు గునపం పార్టీ వెన్నుపోటు కు రెండేళ్లు నిరసన గా భారీ ర్యాలీ కోసం ఏర్పాట్లు సమీక్షా సమావేశం,నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని టౌన్,మండలాల కన్వీనర్ లు,రాష్ట్ర స్థాయి నాయకులు,జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు,వివిధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు,తాజా మాజి సర్పంచులు,జడ్పీటీసీ లు ఎంపీటీసీ లు,ఎంపీపీ లు,కౌన్సిల్లర్లు, మహిళా నాయకురాళ్లు, వైస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విక్రమ్ బ్లిస్ ఇన్ లాడ్జ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

**అంకుశం న్యూస్, జూన్:7:** శ్రీ సత్యసాయి జిల్లా,కదిరి పట్టణం సబ్ జైలు ఎదురుగా నూతనంగా నిర్మించిన విక్రమ్ బ్లిస్ ఇన్ లాడ్జ్ ప్రారంభోత్సవం పూజా కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదల నడ్డి విరుస్తున్న విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

- పేద కుటుంబంపై వేలల్లో విద్యుత్ బిల్లుల భారం!
- ఇంట్లో ఉన్నది రెండు బల్బులు,ఫ్యాన్,టీవీ మాత్రమే.. కానీ బిల్లు మాత్రం వేలల్లో!
- 4నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగిరా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎఈ
- జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని బాధితుడి ఆవేదన





**అంకుశం న్యూస్ విడపనకల్లు జూన్ 7 :**కూలీ పనులకు వెళ్తే గానీ ఇల్లు గడవని ఒక నిరుపేద దళిత కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఇంట్లో కనీస అవసరాలైన రెండు బల్బులు, ఒక ఫ్యాన్, టీవీ తప్ప ఎలాంటి భారీ విద్యుత్ పరికరాలు లేకపోయినా, ప్రతి నెలా వేలల్లో బిల్లులు వస్తుండటంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం ఆ పేద వాని తలపై వేల రూపాయల విద్యుత్ భారం పడింది. బాధితుడు మరియు సామాజిక కార్యకర్తలు తెలిపిన వివరాల ప్రకారం... విడపనకల్లు మండల కేంద్రానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎం.పరశురాం తన భార్య ఎం. నీలమ్మ యు.ఎస్.సి నంబర్ : 7531219001972) పేరిట ఎస్సీ కేటగిరి కింద విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు. అయితే,గత కొంతకాలంగా వీరికి ప్రతి నెలా ఏకంగా రూ.1200 నుండి రూ.1800 వరకు విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. రోజువారీ కూలీ పనులపై ఆధారపడి బతికే ఈ కుటుంబానికి ఈ మొత్తం చెల్లించడం భారంగా మారింది. బిల్లులు కట్టలేని పరిస్థితి ఏర్పడటంతో, బకాయిలు పేరుకుపోయి ప్రస్తుత నెల బిల్లుతో కలిపి మొత్తం రూ.8,600 పైగా భారం నెత్తిమీద పడింది. ఈ అన్యాయంపై బాధితుడు పరశురాం కొంతమంది సామాజిక కార్యకర్తలతో కలిసి స్థానిక విద్యుత్ సబ్ ఇంజనీర్ (ఏఇ) సత్యంను సంప్రదించారు. కాగా, "వచ్చి చూస్తాము, మీటర్‌ను టెస్టింగ్‌కు పంపించి కొత్త మీటర్ వేస్తాము" అని ఏఈ సదాసీదా సమాధానం చెప్పి పంపించారని, ఈ మాట చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి నెలా బిల్లులు మరింత పెరిగిపోతున్నాయే తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. "మా ఇంట్లో పెద్దగా కరెంటు వాడే వస్తువులేమీ లేవు. అంతంత మాత్రం సంపాదనతో అంత పెద్ద మొత్తంలో డూ అమౌంట్ చెల్లించాలంటే మాకు ఆర్థిక స్థోమత చాలదు" అని బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నాడు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, తప్పుడు బిల్లులను సవరించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితుడు వేడుకుంటున్నారు.

# నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర

- ప్రతి ఒక్కరూ యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి
- ప్రతి ఇంటా యోగా.. ప్రతి మనిషికి ఆరోగ్యం -
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**అంకుశం ప్రతినిధి నంద్యాల, జూన్ 7 :** "యోగాంధ్ర-2026" ద్వారా ప్రతి ఒక్కరిలో యోగా పట్ల అవగాహన పెంచి, ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగాంధ్ర--2026 కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు నిర్వహించిన యోగా ప్రదర్శనలను పరిశీలించి, విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలతో కలిసి యోగా సాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర-2026 కార్యక్రమం జూన్ 7 నుంచి జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు 14 రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే జీవన విధానమని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం, సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఆయుర్దాయాన్ని కూడా పెంచుకోవచ్చని చెప్పారు. యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరిగి, వ్యక్తిలో ఉల్లాసం, ఉత్సాహం, కార్యదీక్ష మెరుగుపడతాయని వివరించారు.

పాఠశాల విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాంధ్ర-2026 కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు యోగాంధ్ర పోర్టల్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు జిల్లాలోని ప్రతి మండలంలో యోగా శిక్షణ అందిస్తారని తెలిపారు. ఒక్కో ట్రైనర్ సుమారు 50 మందికి 14 రోజులపాటు యోగా సాధనపై శిక్షణ ఇవ్వనున్నారని చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. లియోగాంధ్ర-2026 కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్న యోగా గురువులు, మాస్టర్ ట్రైనర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆయుష్ డాక్టర్, డీఎస్‌డీఓ, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత మరియు తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయ ప్రాంగణంలో ఘనంగా 'యోగాంధ్ర-ప్రారంభం









- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి లేపాక్షి జూన్ 7:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21 పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాస్ యోగా క్యాంపెయిన్ 'యోగాంధ్ర-2026' శ్రీ సత్యసాయి జిల్లాలోని చారిత్రాత్మక లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది.రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి మందిని యోగా భాగస్వాములుగా చేయడమే లక్ష్యంగా ప్రారంభమైన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ బిసి శాఖ మంత్రి ఎస్. సవిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులతో పాటు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, ఇతర జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, విద్యార్థులు ఆలయ ప్రాంగణంలో సామూహిక యోగాసనాలు వేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ .... ప్రజల జీవనశైలిలో యోగాను ఒక భాగం చేసి, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే 'యోగాంధ్ర-2026' ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జూన్ 7 నుండి జూన్ 21 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాల్లో ఈ యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను అలవర్చుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా మారాలని పిలుపునిచ్చారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ.... చారిత్రాత్మక లేపాక్షి క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమని, గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు మహిళలు, యువత, వృద్ధులు అందరూ ఈ యోగా శిబిరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ... శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఈ 14 రోజుల పాటు అన్ని మండల కేంద్రాలు, సచివాలయాల పరిధిలో యోగా శిక్షణా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని, ప్రజలు పెద్ద ఎత్తున డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ చక్రపాని,డిఆర్‌డిఎ పిడి నరసయ్య,జిల్లా స్థాయి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆయుష్ ప్రతినిధులు, యోగా మాస్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈడిగ గౌడ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పిలుపు
- గౌడ/ఈడిగ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో అతిథుల పిలుపు





**అంకుశం న్యూస్అనంతపురం, జూన్ 7 :** ఈడిగ గౌడవిద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తద్వారా తమను కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నగరంలోని రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మండపంలో ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఈడిగ, గౌడ ప్రతిభా పురస్కార అవార్డు ప్రదానోత్సవ" కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్, శ్రీ రేణుక ఎల్లమ్మ సొసైటీ గౌరవ సలహాదారు బుర్రా ఆదినారాయణ గౌడ్, అధ్యక్షుడు జగలేటి నాగేశ్వరరావు గౌడ్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్ర కుమార్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు ఈడిగ సంఘం గోపాల్ గౌడ్, ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం గౌడ్, డాక్టర్ శంకర్ గౌడ్, దివాకర్ గౌడ్, స్వరూప్ బాబు గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, మార్కండేయ గౌడ్, శంకర్ గౌడ్, సుధాకర్ గౌడ్, ఓబన్న గౌడ్, బలరాముడుగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శివయ్య గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో 16వ ప్రతిభ పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన 62 మంది ఈడిగ గౌడ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ముఖ్యఅతిథులు అందజేశారు.

ఈ సందర్భంగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, ఈడిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విశ్వనాథగౌడ్ లు మాట్లాడుతూ.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, మనం ఈ స్థాయికి రావడానికి కారణమైన తల్లిదండ్రులను, మనల్ని ప్రోత్సహించిన వారిని ఎన్నటికీ మరవకూడదని హితవు పలికారు. అవార్డులు అందుకున్న విద్యార్థులు రేపటి సమాజానికి దిక్సూచి కావాలని, విద్య ఒక్కటే మన జీవితాలను, మన సమాజాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం అని పేర్కొన్నారు. గౌడ, ఈడిగ కులాల అభ్యున్నతికి, విద్యార్థుల ప్రోత్సాహానికి ఇటువంటి పురస్కారాల ప్రదానోత్సవాలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ప్రతిభ చాటిన విద్యార్థులను ఈ వేదికపై ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు మనోహర్ గౌడ్, విజయ్ గౌడ్, శివానంద గౌడ్, ఆదినారాయణ గౌడ్, మహేష్ గౌడ్, లాలెప్ప గౌడ్, మోహన్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్కో అణుశక్తి మ్యూజియంను సందర్శించిన మంత్రి లోకేష్



**అంకుశం ప్రతినిధి అమరావతి జూన్ 7:** రష్యాలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియం (మాస్కో)ను ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు.ఈ మ్యూజియం 25వేల చదరపుమీటర్ల విస్తీర్ణంలో 7అంతస్తుల్లో ఉంటుంది. సోవియట్ అణు ప్రాజెక్ట్ ప్రారంభ దశల నుంచి ఆధునిక అణుశక్తి రంగ అభివృద్ధి, భవిష్యత్తు శాస్త్రీయ అవకాశాల వరకు విస్తరించిన ప్రదర్శనలు మ్యూజియంలో ప్రత్యేకం. మ్యూజియంలో ఇంటరాక్టివ్ ప్రదర్శనలు, శాస్త్ర ప్రయోగశాలలు, గైడెడ్ టూర్లు ఉండటం వల్ల ఇది ప్రజలకు విజ్ఞానపరమైన అనుభవాన్ని అందిస్తోంది. 2023 నవంబర్లో ప్రారంభమైన ఈ మ్యూజియం ఇప్పటికే విశేష ప్రజాదరణ పొందింది. విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా నిలుస్తోన్న ఈ మ్యూజియంను 80 దేశాలకు పైగా చెందిన 35 లక్షల మందికిపైగా సందర్శించినట్లు నిర్వాహకులు లోకేష్‌కు వివరించారు. ఒకేసారి 2,100 మంది వరకు సందర్శకులను ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంది. మాస్కో ప్రభుత్వం, =శీయ్‌శీఎ స్టేట్ కార్పొరేషన్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ మ్యూజియం అణుశక్తి చరిత్రను మాత్రమే కాకుండా, శాంతిపూర్వక అణు వినియోగ విజయాలను కూడా సమగ్రంగా పరిచయం చేస్తోంది.

## ధర్మవరం లో 8 న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూన్ 7:** ఈ నెల 8న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా »»meekosam.ap.gov.inµµ లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ద

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల జూన్ 7:** వైజాగ్ కు చెందిన ఎంకే బిల్డర్స్ ఎండీ శ్రీ రామకృష్ణ ఆదివారం ఉదయం టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు పాల్గొన్నారు.

## అర్బన్ టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 7:** అనంతపురం నగరంలోని అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ నేడు విచ్చేశారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆమెను సత్కరించారు. మంత్రి సవితమ్మతో పాటు టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఎమ్మెల్యే కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పా నిర్మించిన అర్బన్ టీడీపీ కార్యాలయాన్ని మంత్రి సవితమ్మ గారు సందర్శించి కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. పార్టీ కార్యకలాపాలకు అనుకూలంగా, ఆధునిక సౌకర్యాలతో కార్యాలయాన్ని నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా కార్యాలయాన్ని తీర్చిదిద్దిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు పార్టీ సంస్థాగత బలోపేతానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అర్బన్ టీడీపీ కార్యాలయం పార్టీ కార్యకర్తలకు కేంద్ర బిందువుగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తోండపునాటి రమేష్, టిడిపి నాయకులు కురుబ నారాయణస్వామి, నెట్టెం బాలకృష్ణ, బండి కాశి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటండి చల్లదనం పంచండి!

రాష్ట్ర బి సి మహిళా అధ్యక్షులు శ్రీ మతి ఎస్. జయశ్రీ



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 7:** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం వాడ వాడ లా జరుపుకుంటున్న నేపథ్యంలో ధర్మవరం ఎమ్మెల్యే మంత్రి సత్య కుమార్ పిలుపు మేరకు ధర్మవరం చేనేత రంగం పచ్చదనం వెల్లివిరియాలని రాష్ట్ర బీసీ మహిళా సంఘం అధ్యక్షుతీఘలు శ్రీ మతి ఎస్. జయశ్రీ పిలుపు నిచ్చారు. అదేవిదంగా జూన్ 8 వతేది మన మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో ఆర్ డి ఓ కార్యాలయం లో జరిగే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ పి జి ఆర్ ఎస్ విజయవంతం చేయాలని జయశ్రీ పిలుపు నిచ్చారు. ధర్మవరం ప్రగతి కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చేస్తున్న ప్రగతి కార్యక్రమాలు అభినందనీయం అన్నారు.

## ఉపాధ్యాయుడు జ్ఞాపకార్థం విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 7:** ధర్మవరం సెయింట్ మేరీ విద్యా సంస్థ అధినేత కె. జాన్ రెడ్డి జ్ఞాపకార్థశీ ఆదివారం రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శ్రీ మతి కె. చిన్నమ్మ దైవ ప్రార్థన చేసిన అనంతరం పేద విద్యార్థులకు అనాథ ఆశ్రమం లోని వారికి పండ్లు మరియూ స్వీట్లు పంచిపెట్టారు.విజ్ఞాన బాటలో విద్యార్థులు నడుచుకోవాలని చిన్నమ్మ ఈ సందర్బంగా పేర్కొన్నారు. జాన్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు.